# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 09 డిసెంబరు, 2024 | పేజీలు : 4


## అక్రమంగా మట్టిని తరలిస్తే సహించేది లేదు

### ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్





**ప్రజాపక్షం/చండూరు** : చండూరు హైస్కూల్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ అన్నారు. హైస్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టగా అందులో భారీగా మట్టిని బయటికి తీశారు. హైస్కూల్ ఆవరణం అంతా లోతట్టుగా ఉండటంతో అట్టి మట్టిని స్కూల్ ఆవరణలోనే చదును చేయాలని లేని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

# లాహిరి లాహిరి..లాహిరిలో...

### సాగర్ టూ శ్రీశైలం లాంచీ యాత్ర
### ప్రతీవారం విజయవంతం
### ప్రయాణానికి మంచి స్పందన



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ నుండి శ్రీశైలంకు లాంచి యాత్రను తెలంగాణ టూరిజం దాదాపు రెండేళ్ల తర్వాత గత నెల 2 న మొదటి యాత్రను ప్రారంభించగా ఆదివారం 7 వ యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుంది. మొదటి యాత్రకు ఆశించిన స్థాయిలో యాత్రికులు లేక యాత్రను కొనసాగించగా ఆ తర్వాతి యాత్రలకు భారీగా పబ్లిసిటీ రావడంతో రెండు, మూడు రోజుల్లోనే టిక్కెట్లు బుక్ అయిపోతున్నాయని తెలంగాణ టూరిజం శాఖ తెలియజేసింది.రెండేళ్ల తర్వాత రిజర్వాయర్ నిండుకుండలా మారి రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు చేరుకోవడంతో తెలంగాణ టూరిజం శ్రీశైలం యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర దట్టమైన నల్లమల అడవుల నడుమ కృష్ణవేణి తరంగాలపై లాంచీలో ప్రయాణం ఒక మధురమైన మధురానుభూతిని కలిగిస్తుందని ప్రయాణికులు తమ అనుభూతిని తెలియజేస్తున్నారు.సాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో 120 కిలోమీటర్ల దూరం 6 గంటల పాటు సాగే సుదీర్ఘ లాంచీ ప్రయాణం ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిస్తోంది అనదంలో ఎటువంటి సందేహం లేదు తెలంగాణ పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చిన ఈ యాప్రయాణికులు తమ అనుభూతిని తెలియజేస్తున్నారు.సాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో 120 కిలోమీటర్ల దూరం 6 గంటల పాటు సాగే సుదీర్ఘ లాంచీ ప్రయాణం ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిస్తోంది అనదంలో ఎటువంటి సందేహం లేదు తెలంగాణ పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చిన పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. అయితే ఆదివారం సెలవు రోజు కావడంతో సాగర్ వ ద్ద పర్యాటకుల సందడి నెలకొంది పర్యాటకులు లాంచీలో నాగార్జున కొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు.





## మాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని కాపాడాలి

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** గత 30 సంవత్సరాలుగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గంగాధరాచారి ని రణదేవ్ మహారాజ్ అనే వ్యక్తి బయటకు వెళ్లగొట్టి దౌర్జన్యంగా ఆశ్రమాన్ని కబ్జా చేశాడని మాణిక్యేశ్వరి మాత సెంట్రల్ కమిటీ మెంబర్ జగ్జీవన్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమానికి పీఠాధిపతి ఉండదని మాతా మాణిక్యేశ్వరి మాత మాత్రమే పీఠాధిపతి అని తెలిపారు. కానీ రణ దేవ్ మహారాజ్ తనకు తానే పీఠాధిపతినని ప్రకటించుకొని ఆశ్రమాన్ని కబ్జా చేశారని తెలిపారు. కాగా ఆశ్రమానికి పీఠాధిపతిని కర్ణాటకలో ఉన్న సెంట్రల్ కమిటీ నియమిస్తుందని సెంట్రల్ కమిటీ నియమించిన వారి అధికారికంగా పీఠాధిపతిగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు .తాము ఆశ్రమానికి విడిపించాలని స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేయగా వారు విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాణిక్యేశ్వరి మాత భక్తులు వివిధ హోదాలలో ఉన్న ప్రతినిధులు,నారాయణపేట ఆశ్రమం శివరాం రెడ్డి,భక్తులు షాపూర్ ఆశ్రమం జ్ఞానేశ్వర్, రాజులయ్య,యాద య్య, వెంకట్ రాములు,వీరన్న,వెంకటరెడ్డి ఆశ్రమాల భక్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు


### సిఎం సహాయనిధి కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ చేసిందేమి లేదని, రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ప్రమాదవశాత్తుతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పలు మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లోని 100 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి నుండి మంజూరు అయిన రూ. 52లక్షల విలువగల చెక్కులను ఎంఎల్ఏ బాలునాయక్ పంపిణీ చేశారు. దేవరకొండలో ప్రస్తుతం ఉన్న 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తున్నామని, వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఏటా సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సిఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. అనంతరం నేరేడుగొమ్ము, చందంపేట మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సంక్రాంతి పండుగ నాటికి ఎకరాకు రూ. 7500 చొప్పున రైతు భరోసా పథకాన్ని అమలు చేయబోతున్నాం అని ఎంఎల్ఏ బాలునాయక్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, డా. వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రేఖ, సర్వయ్య, గోవింద్, బిక్కు, రుక్మారెడ్డి, సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, సురేందర్, బద్యా, రాంసింగ్, హరికృష్ణ, చంద్రశేఖర్, వెంకటయ్య, సాధిక్, శ్రీనివాస్, పాపానాయక్, గిరి, రమేష్, బాబురాం, సుభాష్, ముకట్‌లాల్ పాల్గొన్నారు.

## వృద్ధ మామపై చెప్పుతో కోడలు దాడి

### శెట్టిపాలెంలో దారుణం



**ప్రజాపక్షం/వేములపల్లి:** వీల్ చైర్పై ఉన్న మామ ముఖంపై కోడలు చెప్పుతో దాడి చేసి విచక్షణారహితంగా ప్రవర్తించిన సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. ఈ సంఘటన మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగినపల్లి బుచ్చిరెడ్డి వయసు (80) బుచ్చిరెడ్డికి అనసూర్య దంపతులకు ఇద్దరు కొడుకులు. పెద్దకొడుకు శ్రీనివాస్‌రెడ్డి పెద్ద కోడలు మనిమాల, చిన్న కొడుకు శేఖర్ రెడ్డి చిన్న కోడలు ధనలక్ష్మి. బుచ్చిరెడ్డి తాను సంపాదించిన యావదాస్తిని ఇద్దరు కొడుకులకు చెరోసగం పంచగా అతని పేర ఓ మూడెకరాల వ్యవసాయ భూమిని తన వద్దే ఉంచుకున్నాడని దాంతో ఆ వృద్ధ దంపతులు చిన్న కొడుకు శేఖర్ రెడ్డి ఇంటి స్థలంలో స్వతంత్రంగా జీవనం సాగిస్తున్నారు. ఈ మధ్యకాలంలో బుచ్చిరెడ్డి భార్య అనసూయ పేరున ఉన్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిని మనవడు ( శేఖర్ రెడ్డి కొడుకు ) దిలీప్ రెడ్డి పేరున పట్టా చేయించిన విషయం తెలుసుకున్న పెద్ద కోడలు మణిమాల ఆగ్రహంతో రెచ్చిపోయి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టించింది. పెద్దమనుషులు సర్ది చెప్పగా కొద్దిరోజులు ప్రశాంతంగా ఉన్నప్పటికీ గత రెండు రోజుల క్రితం ఆగ్రహంతో రెచ్చిపోయి శేఖర్ రెడ్డి ఇంట్లో ఉండే మామ బుచ్చిరెడ్డిపై ఎవరు లేని సమయంలో అమానుషంగా దాడి చేసి చెప్పుతో కొట్టి కసి తీర్చుకుందని గ్రామస్తులు తెలిపారు. ఏది ఏమైనా పెద్దలు సంపాదించిన ఆస్తులు ప్రమాదానికి దారితీస్తున్నాయని చెప్పవచ్చు.

## యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేష్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన బాత్క నరేష్‌యాదవ్‌ను ఆదివారం జిల్లాలో జరిగిన యాదవ విద్యావంతుల జిల్లా వేదిక సమావేశాల్లో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్‌లు బాత్క నరేష్‌యాదవ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ ట్యాంక్ నిర్మించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్‌లు అన్నారు. ఈనెల 15, 16, 17న చౌటుప్పల్‌లో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 600 మంది ఉన్న కాలనీలో వెంటనే నీటి సమస్యను తీర్చాలన్నారు. అప్పం లింగస్వామి, గొరిగె సోములు, గాదె నరేందర్, సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు, బోళ్ల వెంకన్న, అప్పం సంతోష్, గంజి అశోక్ పాల్గొన్నారు.

## కరాటేలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో స్థానిక హౌజింగ్‌బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు తమ అద్భుత ప్రతిభను చాటి ఎల్లో బెల్ట్‌ను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ కెకె.జయరాజన్ అభినందించి మాట్లాడారు. పిల్లలు ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. కరాటే గ్రాండ్ మాస్టర్ బాడిద సైదులు, కరాటే కోచ్ రామకృష్ణనాయక్, హెచ్ఎం ఎం.సుజయ్‌కుమార్, పీఈటీలు నీలం రమేష్, శివశంకర్ పాల్గొన్నారు.

## ఎంపి కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసిన శ్రావణ్ ప్రసాద్ రెడ్డి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం:** భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వక కలిశారు.



ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన శ్రావణ్ ప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు ప్రచార యాత్రను జయప్రదం



**ప్రజాపక్షం/మోతె:** మండలంలోని రావిపాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి నిర్వహించే ప్రచార యాత్ర, సంతకాల సేకరణను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న కోరారు. ఆదివారం మండలంలోని రావిపాడు గ్రామంలో ప్రచార యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా విత్తనాల కంపెనీ అని ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇథనాల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్న ఎన్ఎంకె యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనుమతులు లేకుండా జరుగుతున్న పనులను నిలిపివేయాలని అధికారులను కోరారు. కంపెనీ నిర్మాణంతో పరిసర ప్రాంతాల్లో గాలి, నీరు, భూమి కాలుష్యంతో ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఫ్యాక్టరీ రద్దు కోసం జరిగే పోరాటంలో ప్రజలు భాగస్వాములై సంతకాల సేకరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాకి నారాయణరెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు ఎస్‌కె సయ్యద్, సిపిఎం నాయకులు ఎర్రబోయిన మల్సూర్, వెలుగు మధు, సోమగాని మల్లయ్య, కొప్పు వెంకన్న, బండి వేణు, కూసి ఉప్పయ్య, రాహుల్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 500 మంది చేనేత కార్మికులు వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించు కున్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి చేనేత టై అండ్ డై అధ్యక్షులు భారత లవకుమార్ పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఉపాధ్యక్షులు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్లు పొట్టబత్తిని వేణు కుమార్, కటకం శ్యాం సుందర్, గుండేటి శివరాజ్, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత, రాష్ట్ర చేనేత నాయకులు చింతకింది రమేష్ తదితరులు పాల్గొన్నారు. పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు మంగళపల్లి శ్రీహరి, చేనేత నాయకులు ఏలే భిక్షపతి, జోగు శ్రీనివాస్, గజ్జల రామకృష్ణ, ముషం శివ వారి వెంట ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆదివారం జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా సంగిశెట్టి క్రిష్టఫర్‌ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మంటి రమేష్, వలిగొండ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరి, మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల విజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా చేర్యాల సుగుణమ్మను ఏకగ్రీవంగా నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి, వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఝార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే గుర్తించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ల రాంరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్, మంటి లింగయ్య,మాధవి,గంగదారి సత్తయ్య, పబ్బు లక్ష్మ య్య, నలబోల్ వెంకటేశం, జోగు యాదయ్య, మొగిలిపాక నరసింహ పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేసి ఉత్సవాలు జరపాలి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాంగ్రెస్ ముందుగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, 420 హామీలను నెరవేర్చిన తర్వాత ఉత్సవాలు జరపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి సీఎం అయిన పది సంవత్సరాలలో తెలంగాణలో అభివృద్ధిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారని అన్నారు. మూసీ పునర్జీవాన్ని ఎవరు అడ్డుకోవడం లేదని, బడ్జెట్ విషయంపైనే మాట్లాడినట్లు తెలిపారు. ఒక సంవత్సర కాలంలో 85 వేల కోట్ల అప్పు తీసుకు వచ్చి ఎలాంటి ప్రాజెక్టు కట్టలేదని, అందుకోసం విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ 5000 కోట్లు అప్పు తెచ్చి 50 వేల కోట్ల సంపద సృష్టించారని అన్నారు. రైతులకు 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన 2300 క్వింటాలు అమ్మాల్సిన దాన్యాన్ని రైతులు కేవలం రూ.1800లకే అమ్ముకుంటున్నారని అన్నారు. యాదాద్రి ఫ్లవర్ పాయింట్‌కు ఇక్కడ మంత్రి కోమటిరెడ్డి అప్పుడు కమిషన్ కోసం వ్యతిరేకించారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కుతాడి సురేష్, వల్లపు విజయ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి జలాలను వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** యాసంగి పంట సాగుకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు జలాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేయాలని కాల్వలో ఎర్రజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట సాగు మొదలై 20రోజులు గడుస్తున్న నేటికి నీళ్లు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మట్టిపెల్లి లక్ష్మీ, చిత్తలూరి సోమయ్య, వనం సోమయ్య, శ్రీను పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం మానుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకొని సంబురాలు చేసుకుంటే చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారంను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అనవసరంగా రాద్ధాంతం చేయడం సరైంది కాదని, నిజమైన తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టిస్తుంటే ఓర్వలేక పోతున్నారని తెలిపారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు దిక్కుతోచని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని, లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న సిఎం రేవంత్ రెడ్డిపై అవసరమైన విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా బుగ్గ ఉదయ్



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన బుగ్గ ఉదయ్ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా యువజన కాంగ్రెస్‌లో వివిధ స్థాయిలో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానన్నారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## కంఠమహేశ్వర స్వామి బోనాలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో ఆదివారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల పండుగను గౌడ కులస్తులు భక్తి శ్రద్ధలతో, డప్పు చప్పుళ్లతో, శివసత్తుల నాట్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కంఠమహేశ్వర స్వామికి కొత్త కుండలో నైవేద్యం తయారుచేసి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్, మార్న సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్, జువ్వగాని సుమన్, బందారపు అనిల్, జువ్వగాని భిక్షపతి, జువ్వగాని లచ్చయ్య, బద్దం నర్సింహా గౌడ్, జువ్వగాని మల్లయ్య గౌడ్, బందారపు నగేష్ పాల్గొన్నారు.

# మోటకొండూరు మండల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని త్వరలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలం కేటాయింపులు చేసి ఇండ్లు మంజూరు చేయిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలోని సన్నిధి హోటల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, జరగబోయే పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయగిరి మోత్కూరు రోడ్డు కాటేపల్లి బ్రిడ్జి దగ్గర ఒక కిలోమీటర్ వరకు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, మండలంలో వర్టూరు నుండి అమ్మనబోలు వరకు ఆలేరు నుండి దిలావర్పూర్ మీదుగా మాటూర్ వరకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటి నిర్మాణం త్వరలో చేపట్టుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, మోటకొండూర్ చేరువు 2,3 రోజులలో అలుగుపోస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరి చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,



మోత్కూరు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చైతన్య, విమలలు, మాజీ ఎపిపిలు, మాజీ జడ్‌పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గంజు హై స్కూల్)కు చెందిన 200607 సంవత్సరం విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను భువనగిరిలో నిర్వహించారు. 17 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ ఒక చోటా కలుసుకున్నారు. ఒకరితో ఒకరు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబోధనలు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగిరిచారి, ప్రభాకర్, రమేష్, చిన్న చారి, విద్యార్థులు హరినాథ్, మాస్ రెడ్డి, సత్తిరెడ్డి, లింగా నాయక్, బాలకృష్ణ, సిద్దులు, కిషన్, శ్రీనివాస్, రాజు, కొండల్, షఫీ, నరేందర్, మహేష్, సరల, మహేశ్వరి, రాని, మీనా, కళ్యాణి పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి : బొల్లం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** గత ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితమైన తప్ప ఎక్కడ తట్టెడు మట్టి పోసి పనులు చేసిందిలేదని బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, కోదాడ మాజీ ఎంఎల్ఏ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని మల్లయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ రైయ్ రైయ్ మంటూ మంత్రులతో తిరగటం తప్ప అభివృద్ధి కోసం చేసింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. కోదాడ నియోజకవర్గాన్ని పది ఏళ్లు ఉత్తమ్‌కుమార్, ఐదేళ్లు ఆయన సతీమణి పద్మావతిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. వాళ్ల హాయంలో కోదాడ పట్టణం మురికి కూపంగా ఉందని, కోదాడ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, రోడ్డువైడింగ్ పనులు నా హాయంలోనే జరిగాయని అన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాళ్లకే బొనస్ అని వ్యవసాయశాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, నర్సిరెడ్డి, బట్టు శివాజీనాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేష్‌నాయుడు, నాగిరెడ్డి, పిట్టల బాగ్యమ్మ, సుందర్‌బాబు, రాంబాబుగౌడ్, రాజేష్, అప్పారావు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జనజాతర బహిరంగ సభ పోస్టర్ విడుదల

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీస్ వద్ద ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు హాజరవుతున్నారని సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ, కోట నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి, ఎమ్మెల్యేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వివిధ హోదాలో గెలిచిన అభ్యర్థులు అదివారం భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్‌లను ఆదివారం వారివారి నివాసాల్లో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. విజయం సాధించి అభ్యర్థులను వారు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు కందుకూరి అంబేద్కర్, సంకరి జనార్ధన్, శ్రీనివాస్, కుమార్ నాయక్, నాగరాజు, సజన్ కుమార్, నరేష్, విష్ణు, యాకన్న యాదవ్, లక్ష్మయ్య ఉన్నారు.

## పద్మశాలి భవన్‌ను ప్రారంభించిన మాజీఎమ్మెల్యే గాదరి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన మార్కండేయ పద్మశాలి భవన్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలిల సమిష్టి కృషి ఫలితంగా వారికి కావాల్సిన వనరులను ఏర్పాటు చేసుకుంటున్నారని చెప్పారు. అగ్గిపెట్టెలో పట్టెలా చీరలు నేసి రాజులను మెప్పించిన చరిత్ర వారికి ఉందన్నారు. నాడు కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుల సంఘాలను ఆదరించిందన్నారు. వారికి కావాల్సిన అన్ని రకాల కమ్యూనిటి భవనాలు, కళ్యాణ మండపాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుండగాని కవితా రాములు గౌడ్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ



అనురాధాకిషన్ రావు, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్ రావు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు, తాటికొండ సీతయ్య, రాహుల్, ఎనగందుల శ్రీనివాస్, గిరి, అశోక్, బద్దం శ్రీను, గణేష్ నేత, రాంమూర్తి పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్, లింగ బలిజల ఐక్యతను బలంగా చాటాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** వీరశైవ లింగాయత్, లింగ బలిజల ఐక్యతను బలంగా చాటాలని, అన్ని రంగాల్లో లింగాయత్ బలిజ సమాజం ముందుండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ పిలుపునిచ్చారు. ఇటీవల జిల్లాలోని తుర్కపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటైన వీరశైవ లింగాయత్, లింగ బలిజల మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు జెలుగు అడివప్ప, మహిళ అధ్యక్షురాలు మాధురి, ఉపాధ్యక్షులు మహాదేవుని బాల లింగం, కార్యదర్శి ఇమ్మడి మల్లప్పల అధ్యక్షతలో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా సన్మానించారు. వీరిలో మండల గౌరవ అధ్యక్షులు మహదేవుని ప్రభులింగం, అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, కోశాధికారి కడియాల అశోక్, జనరల్ సెక్రటరీ ఇమ్మడి సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఇమ్మడి రాజశేఖర్, సలహా కమిటీ సభ్యులు సుంకర కుమార్, శంకరప్ప, నాగరాజు, ఉప్పు శేఖర్, కడియాల కుమార్, కుమార్, శివ, మహిళ సభ్యులు రాధా, నాగమణి ఉన్నారు.

## ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యను కలిసిన ఉపేందర్



**ప్రజాపక్షం/గుండాల :** ఆదివారం యాదగిరి గుట్టలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యను ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ మర్రి రమేష్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, గుండాల కార్పొరేట్ బ్యాంక్ చైర్మన్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల బకాయిలు ఇప్పించేందుకు అసెంబ్లీలో మాట్లాడాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు సుభిక్షంగా పరిపాలించి 2019/24 గ్రామపంచాయతీలను దేశంలోనే అద్భుత గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్రి యాదయ్య గౌడ్ కొనియాడారు. జరగబోయే అసెంబ్లీ సమావేశంలో గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లుల గురించి చర్చించి త్వరగా బిల్లులు అందేలా చూడాలని ఆయనను కలిసి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు మంజూరు ఇప్పించి రాష్ట్రంలో సర్పంచుల అందరికీ ఆత్మ బాంధవుడుగా ఆదుకోవాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా విన్నవించారు.



# మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు



ప్రజాపక్షం/చండూరు: ఆపదలో ఉన్న వారిని తన శక్తి మేరకు ఆదుకోవడం సహజ ధర్మం అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న గాంధీజీ పాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులలో ఒకరైన దోమలపల్లి జ్ఞానేశ్వరి భర్త ఇటీవల కాలంలో మరణించారు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉండటంతో దుఖంలో మునిగిపోయారు. ఏ విధంగా నైన తన స్నేహితురాలు దోమపల్లి జ్ఞానేశ్వరికి సహాయ పడాలనే ఆలోచనతో బాల్యమిత్రులంతా కలిసి 87వేల రూపాయలను పోగు చేసి పాఠశాల గురువైన గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దగ్గరకు తీసుకెళ్లగా తానుకూడా మానవత్వంలో మరో 20వేల రూపాయలను కలిసి 1లక్ష రూపాయలను బ్యాంక్‌లో ఇద్దరు ఆడపిల్లల పేరున ఫిక్స్ డిపాజిట్ చేశారు. మిగతా 7వేల రూపాయల నగదును జానేశ్వరికి గురుశిష్యులు కలిసి అందజేశారు. అదే కాకుండా జ్ఞానేశ్వరి ఇద్దరు ఆడపిల్లలను గాంధీజీ ఫౌండేషన్ తరుపున ఉచితంగా 10వ తరగతి వరకు గాంధీజీ విద్యా సంస్థలలో విద్యను అందిస్తానని డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న , మాదగోని స్వామి, పులకరం వెంకన్న, సోము రవికుమార్, మన్నెం ప్రవీణ్ , గురిజ శివ , బొమ్మరగోని ఉదయ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాంపల్లి అశోక్ , ఎర్రజెల్ల అనిల్, బోడ విజయ్ పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే సర్వయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తి రెడ్డి పరామర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు, కార్యదర్శి చెన్నారం మహేష్, మాజీ అధ్యక్షులు మర్ల మల్లేష్, గ్రామ పెద్దలు ముద్దసాని నర్సింహా రెడ్డి, జక్కు నారాసింహారెడ్డి, జడిగే నర్సింహా, జక్కుల ముత్యాలు, జక్కుల ఐలయ్య, జక్కుల మల్లేష్, జడిగే ముత్యాలు, జడిగే మల్లయ్య, సింగం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుష్ప గెటప్‌లో బాలుడు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రస్తుతం ఎక్కడ చూసినా పుష్ప సినిమా మానియానే కనిపిస్తుంది. మిర్యాలగూడలోని పుష్ప చిత్రం ప్రదర్శించే థియేటర్‌లో చిన్న పుష్పరాజ్ సందడి చేశారు. పట్టణంలోని హనుమాన్‌పేటకు చెందిన రాజేష్ అనే బాలుడు అమ్మవారి గెటప్‌లో వచ్చారు. దీంతో ఆ బాలుడిని అక్కడ ఉన్నవారు ఆసక్తిగా తిలకించారు.

## ఆర్థిక సహాయం...

ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నందిపాటి ముత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు వట్టికోటి శేఖర్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, మండల నాయకులు కర్నాటి వెంకటేష్,మాజీ సర్పంచ్ భీమనపల్లి శంకరయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయ లక్ష్మన్, బోయ సతీష్,నందిపాటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డికి కృతజ్ఞత జ్ఞాపిక అందజేత



ప్రజాపక్షం /నార్కట్ పల్లి: లక్షల ఎకరాలకు సాగు నీరందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రారంభించి, రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు రైతుల కలను సాకారం చేసినందుకు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య జ్ఞాపికను అందజేశారు. ఆదివారం స్థానిక వివేరా హోటల్ లో రైతుల పక్షాన చిన్న జ్ఞాపికను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి ఎల్లందుల లింగస్వామి(కిట్టు),చిక్కుళ్ల శివ,చౌడంపల్లి మాజీ ఉప సర్పంచ్ దామెర ఉదయ్, రేగట్టె సతీష్, అంతటి స్వామి పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



ప్రజాపక్షం/దేవరకొండ: షాద్‌నగర్ ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్‌పై వెలుమ కులస్థులపై అహంకారంతో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం ఎంఎల్ఏ శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పద్మనాయక్ వెలమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెలమల పై అసభ్య పదజాలంతో అంతుచూస్తామని, కులాన్ని కించపరుస్తూ అహంకార పూరిత మాటలు మాట్లాడిన ఎంఎల్ఏ శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే వెలమ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో వెలుమ సంఘం నాయకులు మాధవరం శ్రీనివాస్, వెంగల్‌రావు, వెంకటేశ్వర్‌రావు, నరసింహారావు, గోవర్ధన్‌రావు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు



ప్రజాపక్షం/మర్రిగూడ: ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి అర్హత లేని బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటం పేట బాలయ్య ఎద్దేవా చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశము ఏర్పాటుచేసి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వము పది సంవత్సరాల లో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వము ఏడాది కాలంలోనే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకము, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, త్వరలోనే మరికొన్ని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించబోతున్నామని అన్నారు. ప్రజల ఆదరణను చూడకుంటుందని కొంతమంది బిఆర్ఎస్ నాయకులకు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. నేడు సచివాలయంలో ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ సంప్రదాయము ఉట్టిపడేలా ఏర్పాటు చేసి గాన తల్లి విగ్రహంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు సరికాదని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యము లో సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య, నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, మేతరి శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, మారగోని మల్లేష్, కావలి శేఖర్ తదితరులు ఉన్నారు.

## పిజిటి ఇంగ్లీష్ పోస్ట్‌కు దరఖాస్తు

ప్రజాపక్షం/ నాంపల్లి: మండల పరిధిలోని పెద్దాపురంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల నందు ఖాళీగా ఉన్న పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం అనగా డిసెంబర్ 10వ తేదీ రోజు ఉదయం 10 గంటలకు స్కూలుకు వచ్చి ఒక సెట్ అర్హత పత్రాలు ఇవ్వాలని పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎం.ఎ. ఇంగ్లీష్, బిఈడి సర్టిఫికెట్స్ ఇచ్చి అర్హత కలిగి ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని అదే రోజు డెమో, ఇంటర్వ్యూ లో పాల్గొనగలరని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## స్వాములకు అన్నదానం



ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఆదివారం బిఆర్ఎస్ డిండి మండల యూత్ ఉపాధ్యక్షులు తోట చరణ్ అయ్యప్ప ఆలయ సన్నిధిలో అయ్యప్ప మాలాదారణ స్వాములకు రూ. 7వేలతో అన్నదానం నిర్వహించారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



ప్రజాపక్షం/దేవరకొండ: పిఏపల్లి మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి సరితనర్సింహా, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరితో పాటు 60 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో తెలంగాణలో సబండవర్గాలు ఆందోళన బాట పట్టాయని, స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పాటు అభివృద్ధి మార్గంలో తెలంగాణ రాష్ట్రం పరుగులు తీసిందని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగూరి వల్లపురెడ్డి, ముత్యాపు రావు, అంజిరెడ్డి, సుధాకర్, శ్రీను, రవి, కృష్ణ, బాలు పాల్గొన్నారు.

## అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలకు జట్టు ఎంపిక



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : కాలికట్ విశ్వవిద్యాలయం కేరళ వేదికగా పురుషులకు, పెరియార్ విశ్వవిద్యాలయం తమిళనాడు వేదికగా మహిళలకు నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలకు ఎంజియూ జట్టు ను ఆదివారం ఎంపిక చేశారు. ఎంజియుకు ప్రాతినిధ్యం వహించే జట్టు వివరాలను యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డాక్టర్ హరీష్ కుమార్ ప్రకటించారు. ఎంపికలు కోఆర్డినేటర్ డాక్టర్ శ్యాంసుందర్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మురళి, సెలక్షన్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, మేక వాణి , శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: మండల కేంద్రానికి చెందిన నాయిని సుభాష్‌రెడ్డి లత దంపతుల కుమారుడు నాయిని పునీత్ సుచితల వివాహం శుక్రవారం హైదరాబాద్‌లోని వివిఎంఆర్ కన్వెన్షన్‌లో జరిగింది. అనంతరం ఆదివారం కొండమల్లేపల్లిలోని వారి స్వగృహంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డిలు పాల్గొని నూతన వధూవరులయిన పునీత్ సుచితలను ఆశీర్వదించారు.